విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 20 సెప్టెంబరు 2024 | 8 పేజీలు

శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో బదిలీ

.... నూతన ఈవో ఎవరో? ....

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తిని తక్షణమే బదిలీ చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్‌గా ఉన్న ఎన్వీఎస్ఎన్ మూర్తి కొద్దిరోజులు పాటు శ్రీకాళ హస్తీశ్వ రాలయ ఇన్చార్జి ఈవోగా వ్యవహరించారు. తాజా బదిలీ ఉత్తర్వుల మేరకు ద్వారకా తిరుమల దేవస్థానం ఈవోగా ఆయన బాధ్యతలు తీసుకుంటారు.

2

ఎక్స్‌ప్రెస్ హైవే కోసం...

ప్రజల్ని బలిచేయడం తగదు

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

చిత్తూరు-తచ్చూరు హైవే బాధితులతో దశల వారీ ఉద్యమం : సిపిఐ, రైతు సంఘం హెచ్చరిక

విశాలాంధ్ర -పిచ్చాటూరు : ఎక్స్‌ప్రెస్ హైవే కారిడార్ కోసం చిత్తూరు బాధిత రైతంగం సామాన్య ప్రజలను సర్వీస్ రోడ్డు అండర్పాసులు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తే దశల వారి ఉద్యమాన్ని కొనసాగిస్తామని సిపిఐ ఏపీ రైతు సంఘం నేతలు స్పష్టం చేశారు.గురువారం పిచ్చాటూరు మండలం కారూర్ మరియు నింద్ర మండలం మాదిరి భుచనార్థం గ్రామాల్లో ప్రైతాంగం మరియు బాధిత ప్రజలతో జరిగిన సభల్లో సిపిఐ రైతు సంఘ నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మరియు బడ వ్యాపారుల ప్రయోజనం కోసం వేస్తున్నటువంటి హైవే కారిడార్ వలన నష్టపోతున్న రైతాంగం పేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం లేదని విమర్శించారు. రహదారి పూర్తయితే ఇక్కడికి ప్రజలను అవసరాలరీత్య అవకాశం లేకుండా చేయడమే కాకుండా పంట పొలాలకు మధ్య అవసరాల కోసం అటవీ పై ఆధారపడిన పేదల ప్రజలకు కూడ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పేర్కొన్నారు. ఈనెల 22న సిపిఐ ఏ పీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైవే ను దిబ్బందనం చేసి వంటావార్పు కార్యక్రమం చేపట్టబోతున్నామని పెద్ద ఎత్తున ప్రజానీకం, రైతులు హాజరుకావాలని పేర్కొన్నారు. ఏ పీ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్ ఏఐటియుసి నేత చిన్ని రాజు మాట్లాడుతూ సిపిఐ రైతు సంఘం పోరాట ఫలితంగానే గతంలో

2

నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను

ప్రభుత్వం విరమించుకోవాలి

- ఎం.బి.బి.ఎస్ విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న ఎన్డీఏ కూటమి
- వైద్య విద్యను కార్పొరేట్ విద్యగా మారుస్తున్న కూటమి ప్రభుత్వం
- జీవో నెంబర్ 107, 108 రద్దు చేయాలి - విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక తిరుపతిలో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ నందు నూతన మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని ఎంబిబిఎస్ విద్యార్థులకు విద్యను దూరం చేయాలని ఇండియా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటును అడ్డుకున్న కూటమి ప్రభుత్వంపై

2లో

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో తగినంత పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి, ముఖ్యంగా అక్టోబర్ 8న గరుడసేవ రోజున భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్ట్యా ఆర్టీసీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం సమావేశ మందిరంలో గురువారం ఈవో జె శ్యామలరావు, జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు మరియు ఇతర శాఖలతో భద్రత మరియు రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి సమీక్షా సమావేశం నిర్వహించారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా

పటిష్టమైన ఏర్పాట్లు

గరుడ సేవనాడు తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ఆర్టీసీ రవాణా

- బ్రహ్మోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఈవో

2లో

యస్వీయూకు ఐయస్ఓ గుర్తింపు

- ఓఆర్ఐకి ప్రత్యేక సర్టిఫికేషన్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రంలో 70 సంవత్సరాలుగా అత్యున్నత ప్రమాణాలుగల విద్యనందిస్తున్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఐ యస్ ఓ గుర్తింపు లభించడం పట్ల ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు , రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కు చెందిన హెచ్ ఓ యమ్ ఇంటర్నేషనల్ సంస్థ రెండు రోజులు(18/9/2024, 19/9/3024)పాటు యస్వీయూను సంపూర్ణంగా పరిశీలన చేసిందని, బృందం సభ్యులు టీమ్ లుగా వివిధ శాఖలను , పరిపాలనా భవనాన్ని విద్యాప్రమాణా లను, అవస్థాపన సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారని విసి , రిజిస్ట్రా ర్లు తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం ఐ .యస్ .ఓ .ప్రతినిధి శివయ్య యస్వీయూ అధికారులను కలసి ఐ యస్ ఓ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

2

ఈవో బదిలీ

(మొదటి పేజీ తరువాయి) అయితే ఆయన స్థానంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టే అధికారి ఎవరో ఇప్పటి వరకు దేవదాయ శాఖ ప్రకటించలేదు. అయితే ఆయన స్థానంలో తిరుపతి ఆర్డీసీగా ఉన్న చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవోగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఆలయ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

ప్రభుత్వం విరమించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని విద్యార్థి సంఘాల నేతలు మండిపడ్డారు వైద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 17 కొత్త మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం బడాబాబుల చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహ వ్యక్తం చేశారు వైద్య విద్యను కార్పొరేట్ విధిగా మార్చి పేద విద్యార్థులకు అందకుండా చేస్తుందని మం డిపోతారు చంద్రబాబు ప్రభుత్వం తీరుతో వచ్చే రెండేళ్లలో రాష్ట్ర విద్యార్థులు సుమారు 1750 ఎంబిబిఎస్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. తక్షణమే పులివెందుల కాలేజీకి 50 సీట్లు దక్కేల చర్యలు తీసుకోవాలని మాట్లాడారు. డాక్టర్ కావాలనే కలను నెరవేర్చుకునేందుకు ఎంతో శ్రమిస్తున్న పేద విద్యార్థులపై కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి ఎలాంటి మేలు చేయకపోగా, ఇచ్చిన మెడికల్ సీట్లను తమకొద్దని కేంద్రానికి రాయడం దుర్మార్గమని వారు తెలిపారు. తమకు ఎక్కువ మెడికల్ సీట్లు కావాలని అన్ని రాష్ట్రాలు కోరుతున్నట్టు ఎంపీ చెప్పుకొచ్చారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మాత్రం ఇందుకు వ్యతిరేకంగా ఎన్ఎంసీకి లేఖ రాసి, విద్యార్థుల భవిష్యత్‌ను కాలరాసేలా వ్యవహరించిందని ఆయన మండిప డ్డారు. కూటమి ప్రభుత్వం అపసవ్య దిశలో ప్రయాణిస్తోందని, వైద్య కళాశాల లను ప్రైవేట్‌పరం చేయడానికి కంకణం కట్టుకుందని విద్యార్థి సంఘాల నాయకులు విరుచుకుపడ్డారు. ఈ ధోరణి పేద, సామాన్య విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు.నీట్‌లో మెరిట్ ర్యాంక్ సాధించడానికి విద్యార్థులు కష్టపడి చదువుతుంటారన్నారు. అయితే ఈ పరిణామాలన్నీ వారి భవిష్యత్‌కు శరాఘాతంగా పరిణమించాయని వారు విమర్శించారు. పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణాలో 8,700 సీట్లు, తమిళనా డులో 10,600, కర్నాటకలో 11, 650 సీట్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 6,150 సీట్లు మాత్రమే ఉన్నట్టు వారు తెలిపారు.నారా లోకేష్ యువ గళం పాదయాత్ర లొ మేమే అధికారం లొ వస్తే 100 రోజులలోనే జీవో నెం 107,108,రద్దు చేస్తా అని ఇపుడు ఏకంగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని వ్యక్తులు పన్నుతున్నారని అన్నారు .తస్మాత్ జాగ్రత్త తక్షణమే జీవో నెం 107,108 రద్దు చేసి రాష్ట్రములో ఉన్న ప్రభుత్వం మెడికల్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి పోస్టులు భర్తీ చేసి, పూర్తి భవనాలను నిర్మించాలని , ఎంబిబిఎస్ సీట్లను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు ఉదయ్ కుమార్, వైఎస్ఆర్‌పి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయ చంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్న ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ,ప్రవీణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ ,రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి ఆది, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ ఎన్ఎస్ యుఐ నగర అధ్యక్షుడు షేక్ జావిద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్ నాయకులు మోహన్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని బలిచేయడం తగదు

(మొదటి పేజీ తరువాయి) ఆరు లక్షల నుండి 15 లక్షలు దాకా పరిహారం ఇప్పించుకున్నామని కనుక పోరాటం ద్వారానే సర్వీస్ రోడ్డు సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహేష్, ఏఐటీయూసీ నాయకులు విజయకుమార్,అన్నదురై ,ఏ సి ఎఫ్ నాయకులు గురుమూర్తి ,మాజీ సర్పంచ్ కొల్లాపూర్ రెడ్డి, మణిరత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటిష్టమైన ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమైన అంశాలు:గత రెండేళ్లుగా తిరుమలలో వాహనాల రాకపోకలు పెరగ దంతో వాహనాలకు పార్కింగ్ స్థలాల కొరత తీవ్రంగా ఉంది. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, గరుడ సేవ రోజున భక్తులను తిరుమలకు తరలించడానికి ఏపిఎస్ఆర్టీసీ తగిన సంఖ్యలో బస్సులను నడపాలి. అలిపిరి లింక్ బస్టాండ్, మున్సిపల్ గ్రౌండ్స్, వినాయక నగర్ క్వార్టర్స్‌లో ద్విచక్ర వాహనాలు, భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో ప్రైవేట్ జీపులు, కార్లు సహా అన్ని నాలుగు చక్రాల వాహనాలు, ఎస్వీ జూ పక్కనే ఉన్న దేవలోక్‌లో ప్రైవేట్ బస్సుల కొరకు పార్కింగ్ ఏర్పాటు.అదేవిధంగా చిన్నారులు తప్పిపోకుండా చైల్డ్ ట్యాగింగ్, లగేజీ సెంటర్‌ను ప్రస్తుతం ఉన్న కామన్ కమాండ్ సెంటర్ పాయింట్ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు సేవా సదన్ 1 మరియు 2 ఎదురుగా మార్చడం, అన్నప్రసాదం పంపిణీతో పాటు అన్నప్రసాదాన్ని గ్యాలరీ లకు తరలించే వాహనాల రూట్ మ్యాప్ రూపొందించడంతో సహా ఇతర ముఖ్యమైన అంశాలను చర్చించారు. నాలుగు మాడ వీధులలో ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరణ, యాత్రికుల కొరకు మరిన్ని మే ఐ హెల్ప్ యూ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇంకా సాంస్కృతిక బృం దాలు, సిమ్స్, రుయా, బర్డ్ నుండి అదనపు వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని నియమించడం, తిరుమలలో మెరుగైన పారిశుధ్య పనులు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో తిరుపతిలో కూడా పారిశుద్ధ్య పనుల విస్తృత ఏర్పాట్లపై చర్చించారు.ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్‌వో శ్రీధర్, టిటిడిలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం నుండి ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం చెంగల్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

యస్వీయూకు ఐయస్ఓ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సం దర్భంగా వి సి మాట్లాడుతూ యస్వీయూ చరిత్రలో ఐ యస్ ఓ నంబర్ రెన్యువల్ పొందడం చిరస్మరణీయ అధ్యాయ మన్నారు. మనకు అన్ని సౌకర్యాలు వున్నాయని ఐ యస్ ఓ బృందం నిర్ధారణ చేసి సర్టిఫికేట్ ఇవ్వడం ఆనం దంగా వుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ హెచ్ ఓ యమ్ -ఇంటర్నేషనల్ సంస్థ యస్వీయూను సందర్శించి, వివిధవిభాగాలను తమ ఆడిట్ తో అంచనా వేసి గ్రీన్ఎనర్జీలో ఐ యస్ ఓ14001:20015,ఎడ్యుకేషన్లో ఐ యస్ ఓ :9001-2015,ఎనర్జీ సేవింగ్ లో ఐ యస్ ఓ 50001:2018, జెండర్ సెన్సిటైజేషన్లో జి 9186414010 గుర్తింపును ధ్రువీకరణ పత్రాలను ఈ రోజు ఉదయం అందజేశారని తెలిపారు. యస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థను ప్రత్యేకంగా సందర్శించిన బృందం ప్రాచీన తాళపత్ర గ్రంథాలను సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మొదటి సారిగా పరిశోధన కేంద్రానికి ఐ.యస్.ఓ. 9001:2005 తో గుర్తింపునివ్వడం ప్రత్యేకత అని శివయ్య ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు సంచాలకులు ఆచార్య పి సి వెంకటేశ్వర్లును అభినందించారు.ఈ కార్యక్రమానికి ఆచార్య నరసింహ సమన్వయకర్తగా వ్యవహరించారు.

స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ మండల, మున్సిపల్, జిల్లా స్థాయి ప్రణాళికలు

నిర్ధేశిత గడువులోగా సిద్ధంకావాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి : స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలను మార్గదర్శకాల మేరకు ప్రతి శాఖ జాగ్రత్తగా చిత్తశుద్ధితో ఆచరణాత్మకంగా జాగ్రత్తగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక రూపొందిం చడంపై అమరావతి నుండి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లకు, హెచ్ ఓ డి లకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వర్చువల్ విధానంలో సమీక్షించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, డి ఆర్ ఓ పెంచల కిషోర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా విసి నందు సిఎస్ కు కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు తిరుమల, శ్రీకాళహస్తి, పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ప్రతి రోజూ సుమారు 75 వేల పైచిలుకు మంది తిరుమల, శ్రీకాళహస్తి లో 50 వేల మంది పర్యాటకులు జిల్లాను సందర్శిస్తుంటారని, జిల్లాలో ప్రముఖ స్టార్ హోటల్ లు ఉన్నాయని పర్యాటకులను కనీసం 2 నుండి మూడు రోజులు ఉండేలా వారు జిల్లాలోని పర్యాటక, పుణ్యక్షేత్రాలను, ఫారెస్ట్, బీచ్ లు సందర్శించేలా ఆకర్షించగలిగితే స్థానికంగా యువతకు ఉపాధి, రెవెన్యూ ఉత్పాదన ఉంటుందని ఆ దిశలో పర్యాటక శాఖ తదితర సంబంధిత శాఖల ద్వారా మైస్ టూరిజం ప్రమోషన్ చేయనున్నామని తెలిపారు. తిరుపతి జిల్లా పరిశ్రమలకు అన్ని విధాలా అనుకూలమైనదని, పలు పారిశ్రామిక వాడలు శ్రీసిటీ, సీబీఐసి, విసిఐసి ఉన్నాయని తెలుపుతూ వాటిపై ఎక్కు వగా దృష్టి పెట్టి గ్రోత్ రేట్ పెరిగేలా ప్రణాళికలు రూపొం దించను న్నామని తెలిపారు. మైస్ టూరిజం, పరిశ్రమల స్థాపన అంశాలు జిల్లాలో గ్రోత్ ఇంజిన్ లు అని తెలిపారు.విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 సాధన కొరకు మునిసి పాలిటీ, మం డల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు కావాలని అందుకు రకు 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ నివేదిక రూపొందించాలని పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ, పర్యాటక, పరిశ్రమల, విద్యా వైద్య తదితర శాఖలు స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన పై దృష్టి పెట్టాలని తెలిపారు. వికసిత భారత్ 2047 నేపథ్యంలో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు సెప్టెంబరు 30 తేదీ నాటికి అందజేయాల్సి ఉంటుందన్నారు. అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి జిల్లా విజన్ డాక్యుమెంట్ నివేదిక అక్టోబర్ 15 లోగా అందజేయాల్సి ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ పర్యవేక్షణ మరియు అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. నీతి ఆయోగ్ ఆమోదం, ముఖ్యమంత్రి సూచనలు, సలహాలతో తుది రూపం దిద్దుకున్న స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్ మేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపారు. సదరు రూపొందించే జిల్లా యొక్క విజన్ డాక్యుమెంట్ ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాముల య్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర ముఖ్య సెంటర్లలో క్యూ ఆర్ కోడ్ ఉంచుతామన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచవచ్చున్నారు. ఆ క్రమంలో రానున్న ఐదేళ్ళ కాలంలో 2024-25 నుండి 2028-29 వరకూ అమలు చేయుచున్న కార్యక్రమాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతీ ఒక్క డిపార్ట్మెంట్ వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాల సాధన, తదితర అంశాల్లో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ప్రతిపాదనలు అందజేయాల్సి ఉంటుందన్నారు. సదరు విజన్ డాక్యుమెంట్ తయారీకి సిపిఓ కో ఆర్డినేషన్ అధికారిగా ఉంటారని తెలిపారు. మం డల, మునిసిపల్ విజన్ డాక్యుమెంట్ తయారితో, సంబంధిత శాఖల జిల్లా అధికారులు వారి శాఖకు సంబందించిన విజన్ డాక్యుమెంట్ ను మార్గదర్శకాల మేరకు ఆచరణాత్మకంగా తయారు చేయాలని సూచిం చారు. సిపిఓ కు అందే ప్రచార సామగ్రిని మండల మునిసిపల్ అధికా రులు సూచించిన తేదీల్లో తీసుకెళ్ళి వారి ప్రాంతాల్లో ప్రదర్శించాలని అన్నారు. జిల్లా గ్రోత్ రేట్ ను విజన్ డాక్యుమెంట్ నందు పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. సదరు విజన్ డాక్యుమెంట్ తయారు పర్యవేక్షణ కోర్ కమిటీ సిపిఓ, మునిసిపల్ కార్పొరేషన్ కమి షనర్, డిఆర్ఓ ఉంటారని, అలాగే సంబంధిత సెక్టార్ శాఖలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, అందులో వ్యవసాయ మరియు వ్యవసాయేతర అంశాలకు జిల్లా అగ్రికల్చర్ అధికారి, పరిశ్రమలకు సంబంధించి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, నిర్మాణ రంగం సంబంధించి జిల్లా ఆర్ అండ్ బి అధికారి, ఆరోగ్య సర్వీస్ సెక్టార్ కు డిఎంహెచ్ఓ, విద్యా సంబంధిత అంశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖలకు సంబంధించి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, కార్పొరేషన్లు ఇతర శాఖలు పిడి డిఆర్డిఏ, పంచాయితీలకు జిల్లా పంచా యితీ అధికారిని బాధ్యులుగా ఉంటారని తెలిపారు.ఈ ప్రతిష్ఠాత్మకమైన ఈ విజన్ డాక్యుమెంట్ తయారీ ఎంతో బాధ్యతగా చేపట్టి పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ

విశాలాంధ్ర - సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని గణపతి నగర్ (గాంధ్ర వీధి చివరలో) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రెండవ విడత సెప్టెంబర్ నెల19,వ తేదీ లో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ రూపురేఖలు దిద్దుకుంది . పేదలకు ఆకలి తీర్చాలి అనే ఆలోచనతో నాటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ అన్న క్యాంటీన్ ని ఆంధ్ర ప్రదేశ్ మొత్తం ప్రారంభించ ఉన్నారు. అన్నా క్యాంటీన్ తో పాటు ఎంతోమంది నిరుపేదలకు ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌ను కూడా ప్రారంభిస్తున్నారు. సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగా ఈ అన్న క్యాంటీన్ ప్రారంభించారు. అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తున్నందుకు పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, మాజీ మంత్రి పరసారత్నం, ఏజీ కిషోర్, దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి, ఈసనాక శ్రీవాణి, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, తిరుమూరు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరెడ్డి. తిరుపతి జిల్లా బీసీ సెల్ నాయకులు. చిట్టేటి పెరుమాలు, మాల కొండయ్య, కొండలరావు,మాధవ నాయుడు అలవల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు-కౌలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర – గూడూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వెంటనే రైతు, కౌలు రైతు సమస్యలను పరిష్కరించాలని గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివ కుమార్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . రైతు–కౌలు రైతులు సమస్యలు కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల కావస్తున్న రైతులకు ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చకపో వడం బాధాకరం అన్నారు ప్రతి ఏటా అన్నదాత పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు అందించాలన్నారు. .రెండు లక్షల రూపాయల వరకు రైతుల రుణాలు రద్దు చేయాలి అన్నారు. వ్యవసాయ మోటార్స్ కు మీటర్ల రద్దు చేయాలన్నారు. .జీ.వో నెం .22 రద్దు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి అన్నారు.గూడూరు పరిధిలో ఉన్న మర్రిపల్లి మడుగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి అని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర అర్హులైన రైతులకు ఉచితంగా 20 వేల రూపాయలు ఇవ్వాలి అని తెలిపారు.. అనంతరం గూడూరు మాయాబజార్, నెల్లటూరు సచివాలయాలు, గూడూరు లోని డిప్యూటీ తాసిల్దార్ సురేంద్రకి వినతి పత్రాలు అందజేయడం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, రైతులు యద్దల మురళీమో హన్ రెడ్డి అలియాస్ (చిన్న రెడ్డి) బత్తిన శ్రీనివాసులు బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్

విశాలాంధ్ర – గూడూరు : జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ప్రభాకర్ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఒకే దేశం- ఒకే ఎన్నిక ఆలోచన సబబు కాదన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి సమాఖ్యవాదానికి ఇది విరుద్ధంగా ఉందని తెలిపారు. దేశంలో బలమైన ప్రజాస్వామ్యాన్ని కొనసాగించాలంటే.. ఈ ఆలోచనను విరమించుకో వాలన్నారు. జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీని రద్దు చేయాలని కోరారు. ఏకకాలంలో ఎన్నికల వంటి అప్రజాస్వామిక ఆలోచనల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించ కుండా. ప్రజాతీర్పును గౌరవించేలా కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు, ఎన్నికల సంఘం కలిసి పని చేయాలన్నారు.ఇకనైనా దేశ ప్రజల ను గౌరవించి , జమిలి ఎన్నికలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా , రైతు సంఘం నాయకులు సివిఆర్ కుమార్ , ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య,ఏఐటియుసినియోజకవర్గకార్యదర్శినారాయణ, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి ఆదర్శాలను పాటించాలి

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ అండ్ సర్వీస్ సొసైటీ , సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో వేద పారాయణ , భ జనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా శ్రీ సత్య సాయి బాల వికాస్ ఇంఛార్జి రాజేశ్వరి మాట్లాడుతూ భగవంతుని కొరకు జీవించడం సేవ అని , భగవంతు నితో జీవించడం నిజమైన విద్య అని తెలిపారు. యువత ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలి అన్నారు. ఈ కార్యక్ర మంలో తీరి వీధి సుబ్బారావు , భ వాని,దాము ప్రతాప్ , 63 మంది భక్తులు పాల్గొన్నారు.

నేడు అన్నా క్యాంటీన్లు ప్రారంభం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో శుక్రవారం 6.30గంటలకు రెండు చోట్ల అన్నా క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ఒకటి... స్వర్ణముఖినది ఒడ్డున రామసేతు పక్కన మరొకటి ఎమ్మెల్యే ప్రారంభిస్తారని వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ అన్నా క్యాంటీన్లలో రూ.5లకే భోజనం లభిస్తుందని ఎమ్మెల్యే కార్యాలయం వారు తెలిపారు.

సినీ ఫక్కీలో మహిళ మెడ నుంచి బంగారు చైన్‌ను దోచుకెళ్లిన దుండగులు

విశాలాంధ్ర–సత్యవేడు: సత్యవేడు పట్టణంలో పట్టపగలే సినీ పక్కిలో మహిళ మెడ నుంచి బంగారు చైన్ను గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్లిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పట్టణం లోనే పిల్లలు గుడి వీధిలో నివసిస్తున్న అనసూయమ్మ వస్తువులు కొనుక్కో వడానికి నడుచుకుంటూ మార్కెట్కు వస్తున్నారు.ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆమె వద్ద ఆగారు. అనసూయమ్మ మెడలోని బంగారు చైను చూపిస్తూ దొంగలు అధికంగా తిరుగుతున్నారన్నారు.రాజస్థాన్ నుంచి వచ్చిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులమంటూ మెడలోని బంగారు చైన్ను తీసేయాలన్నారు.దీంతో గుర్తు తెలియని దుండగులు అనసూయమ్మ మెడ నుంచి బంగారు చైన్ తీసుకొని ఆమె కొంగులో బంగారు చైన్ను ముడి వేస్తున్నట్టు చూపిస్తూ రాళ్ల సంచిని ముడివేసి చైన్ దోచుకుని ద్విచక్ర వాహనంపై పరార య్యా రు.వారు పరారైన మరుక్షణమే అనసూయమ్మ కొంగు విప్పి చూడగా రాళ్లు కనిపించింది.దీంతో ఆందోళనకు గురైన బాధితురాలు అనసూ యమ్మ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.దాదాపు నాలుగు సవర్ల బంగారం అపహరణకు గురైంది.ఈ నేపథ్యంలో సీఐ మురళి నాయుడు,ఎస్ఐ రామస్వామి సంఘటన స్థలం చేరుకున్నారు. పట్టణం లోనే గంగ మెట్ట,సూపర్ మార్కెట్ తదితర ప్రాంతాలను పరిశీలించి అక్కడ సీసీ ఫుటేజ్ సేకరించే పనిలో పడ్డారు.దీనిపై బాధితురాలు అనసూయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపు తున్నట్టు ఎస్ఐ రామస్వామి చెప్పారు.త్వరలోనే దొంగలను పట్టుకుని చోరీ అయిన సొమ్మును రికవరీ చేస్తామన్నారు.

25న ముక్కంటి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం 7గంటల నుంచి లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన గురు వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయంలోని ప్రధా న హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ఆదాయం లెక్కిస్తామని ఆయన పేర్కొన్నారు. హుండీ లెక్కిం పు కార్యక్రమానికి ఆలయ సిబ్బంది అందరూ హాజరు కావా లని ఎన్ వీఎస్ఎన్ మూర్తి ఆదేశించారు.

బైక్‌ను ఢీకొన్న లారీ - వ్యక్తి మృతి

విశాలాంధ్ర – చంద్రగిరి: పూతలపట్టు నాయుడు పేట, జాతీయ రహదారిలో గురువారం తెల్లవారుఝా మున మామండూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి వైపు నుండి చిత్తూరుకి వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో నేషనల్ హైవే సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. మృతి చెందిన వ్యక్తి చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లికి చెందిన రవి (32) గా తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అరుణ ఫైనాన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

-సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: తిరుపతిలో అన్నమయ్య సర్కిల్ లో ఉన్న అరుణ ఫైనాన్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అరుణ ఫైనాన్స్ కంపెనీ టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కి ఫైనాన్స్ ఇస్తూ అధిక వడ్డీల ను వసూలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది తెలియక పేద, మధ్యతరగతి కుటుం బాలు ఈ కంపెనీలో ఫైనాన్స్ తీసుకొని అగాధంలో పడుతున్నారన్నారు. శ్రీకాళహస్తి మండ లంలోని ఒక దళితుడు ఫోర్ వీలర్ ఫైనాన్స్ తీసుకుని ఒక్క చెక్కు బోన్స్ అవడంతో బుధ వారం అర్ధరాత్రి ఆ కుటుంబ యజమాని లేకపోయినా ముగ్గురు వ్యక్తులను ఇంటికి పంపి ఆడవారితో అసభ్యకరంగా ప్రవర్తించడం జరిగిందన్ను. ఈ ముగ్గురు వ్యక్తులు ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన వారు కాదని... వీరికి ఒక కారు సీజ్ చేస్తే రూ.5వేలు యాజ మాన్యం ఇస్తుందన్నారు. వీరికి ఎటువంటి ఐడి ప్రూఫ్ లు ఉండవన్నారు. వీరు వెహికల్స్ ను సీజ్ చేసేందుకు రౌడీలను పెంచి పోషిస్తున్నారన్నారు. ఈ కంపెనీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండుచేశారు. అరుణ ఫైనాన్స్ మాత్రమే కాకుండా శ్రీకాళహస్తి పట్టణంలో లైసెన్స్ లేని ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని జనమాల గురవయ్య కోరారు.

పోలేరమ్మకు మొక్కులు తీర్చుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు

విశాలాంధ్ర – వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో శపోలే రమ్మ అమ్మ వారి కి దొంతు శారదా బాలకృష్ణ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేకంగా పూజలు నిర్వ హించి తరువాత పెద్ద ఎత్తున భక్తు లకు ఈ పసుపు కుంకుమ ప్రసా దాన్ని భక్తులకు పంచిపెట్టారు. పూజలు నిర్వ హించిన పసుపు కుంకాన్ని ఇంట్లో పెట్టుకు ంటే శుభం కలుగుతుందని వాటిని తీసుకునేం దుకు భక్తులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు ఈ కార్యక్రమంలో పోలేరమ్మ మాజీ కమిటీ సభ్య లు గొల్లగుంటరాము ఈవో ఆర్యభూమి శ్రీనివాస్‌రెడ్డి దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యం కావాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని వి.ఎస్. పురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డిఎన్ఏ వెంకటేశులు ఆధ్వర్యంలో గర్భవతులకు భార్యకు మరియు యుక్త వయసు పిల్లలకు పౌష్టిక ఆహారం పైన అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులతో సతమతమౌతూ సరైన ఆహారం తీసుకుని స్థితిలో అనారోగ్యానికి గురవుతారన్నారు. ఆరోగ్యంగా ఉండా లంటే పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు, గర్భవతులు ప్రసవించిన సమయంలో పుట్టిన బిడ్డకి వెంటనే అరగంటలోపు ముర్రిపాలు పట్టించడం ద్వారా పౌష్టికాహారం లభిస్తుందన్నారు, ఎందుకంటే మురుపాలలో అనేక రకాలైనటువంటి విలువలు కలిగిన వ్యాధి నిరోధక శక్తి నియంత్రించే పోషకాలు ఉంటాయన్నారు, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించడం ద్వారా సంపూర్ణ పోషకాహారం ఇవ్వడం అవుతుంది అన్నారు ఆరు నెలల నుండి ఐదు సంవత్సరముల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రంలో అందించే అమృత ఆహారము ఇవ్వాలన్నారు, వీటిలో సిరియలు ఎదుగుదల మానసిక స్థితి పెంపొందించడం లాంటి దోహదపడ తాయన్నారు, మన గ్రామాలలో దొరికేటటువంటి పండ్లు కూరగాయలు ఆకుకూరలు, గుడ్లు, మరియు పారు వీటిని తీసుకోవడం ద్వారా పౌష్టికాహారం లభ్యమవుతుంది అలాగే గర్భవతులకు బాలింతలకు అంగన్వాడి ద్వారా పోషకాహార కిట్లు ఇవ్వబడతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ కృత్రిమంగా దొరికేటువంటి పోషకాహారము కన్నా మన గ్రామాలలో సహజ సిద్ధంగా దొరికేటువంటి ఆహారం ద్వారానే అనేక పోషక విలువలు కలిగిన ఆహారం లభిస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు, ఎం.ఎల్.హెచ్. పి,లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమావతి, చాముండేశ్వరీ

విశాలాంధ్ర-తిరుపతి: ప్రభుత్వం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకుల జాయింట్ మీటింగ్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశానికి ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా నాయకులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.హేమావతి, ఏ.చాముండేశ్వరీల నాయకత్వంలో 13 మంది సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు డిఎంహెచ్ఓకు సవివరంగా వివరించడం జరిగింది. ఆ సందర్భంగా ఒక వినతి పత్రాన్ని కూడా సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమావతి చాముండేశ్వరిలు మాట్లాడుతూ ఆశా కార్మికులు నిర్వహించాల్సిన విధులను కాకుండా ఆశా వర్కర్లకు సంబంధం లేని డ్యూటీలను కూడా బలవంతంగా చేయిస్తున్నారని, రికార్డులను కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని అలాగే డిఎంహెచ్ఓ సంతకం తోటి ఆశా కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్‌లు సరఫరా చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు ఆశా కార్మికులకు అందజేయాలని, ఆశ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం అమలయ్యేలా చూడాలని అలాగే రిటైర్మెంట్ అయిన తర్వాత జీతంలో సగభాగం పింఛన్ రూపంలో ఆశా కార్మికులకు అందేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే ప్రతి నెల మొదటి మంగళవారం జరిగే ఆశ డేలో ప్రతి పీహెచ్‌సి డాక్టర్‌కు ఏఎన్ఎంకు ఎంఎల్‌హెచ్‌పి లకు ఆశాలు నిర్వహించాల్సిన డ్యూటీలను మాత్రమే ఆశ వర్కర్లకు చెప్పాలని అలా కాకుండా మీరు చేయవలసిన పనులను కూడా వారితో బలవంతంగా చేయించడం సరైనది కాదని చెప్పాలని వారుకోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన డిఎంహెచ్ఓ శ్రీహరి మీ విధులు తప్ప మీరు ఏ ఒక్క అదనపు పనిని చేయవలసిన అవసరం లేదని, ఎవరైనా అలా బలవంతంగా చేయాలని మిమ్ములను ఆదేశిస్తే వెంటనే నాకు ఫోన్ చేసి ఇవ్వండి నేనే చెబుతాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆశా కార్మికులకు మీ పనికి తగ్గ వేతనాలు అందడం లేదని దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మీరు చాలా పనులు చేస్తున్నారని నేను మిమ్మల్ని అందరిని అభినందిస్తున్నానని మీ సేవలకు గుర్తింపుగా మిమ్ములను చిరు సత్కారం అందిస్తున్నానని ఈ సత్కారం ప్రతి ఆశ కార్మికురాలికి అందుతుందని మీకు ఏ సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నం చేస్తానని అందుకు పీహెచ్‌సి అధికారులందరూ కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు హేమావతి ప్రధాన కార్యదర్శి ఏ.చాముండేశ్వరి, జిల్లా ఆఫీస్ బేరర్స్ శశిరేఖ, ధనలక్ష్మి, లక్ష్మీ కళ, అన్నపూర్ణ, మంజుల, అయేషా మరియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు అభినందన

విశాలాంధ్ర-తడ: ఈనెల 12, 13 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో జరిగిన అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు అర్హత సాధించిన తడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లాల బాల్ బ్యాట్మింటన్ టోర్నమెంట్‌లో ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రస్తుత తిరుపతి జిల్లా తరపున తడ మండలం లోని తడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు టీ.మేఘన, ఎస్.షాలిని, పీ.రితిక లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు అర్హత సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాఠశాల పేరెంట్ కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికవటం పట్ల ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు. తడ ఉన్నత బాలికల విద్యార్థినిలు విద్యాభ్యాసంతో పాటు ఆటల పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరచడం పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం హర్షదాయకం అన్నారు.

బద్దిపూడి వేణుగోపాల్ రెడ్డి 84వ జయంతి

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: వై.ఎం.ఆర్.సి వ్యవస్థాపక శాశ్వత అధ్యక్షులు, (1975-2020) మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరియు శ్రీ చెంగాళ మాతా పరమేశ్వరి దేవాలయ పాలకమండలి చైర్మన్ దివంగత బద్దెపూడి వేణుగోపాల్ రెడ్డి 84వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని క్లబ్ ఆవరణము నందు ప్రతిష్టించిన రెడ్డి విగ్రహమునకు పలువురు ముఖ్యులు పుష్పమాలలు సమర్పించారు. తదుపరి 225 మంది పేదలకు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినది. గురువారం కార్యక్రమ నిర్వహణ శాశ్వత విగ్రహ పరిరక్షణ కమిటీ సభ్యులు వాసరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదరపాకం బాల సుబ్రహ్మణ్యం మరియు బద్దెపూడి ధనంజయ రెడ్డి నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి మరియు మాజీ సర్పంచ్ తన్నీరు శేషగిరి రావు, కోశాధికారి నెలకుర్తి సుబ్బారావులు సహకరించారు. మాజీ ఏ.ఏం. సి చైర్మన్ ముత్తు సెంథిల్ కుమార్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, పెళ్లేటి వెంకటాచలం, పి.శాంతారాం, విశ్రాంత షార్ ఉద్యోగి ఎన్.కుమార స్వామి, టి.వెంకు రెడ్డి, నారపరెడ్డి సుబ్బారెడ్డి మరియు ఆలపాటి ప్రసాద్, వెంకటేశ్ మొదలగు వారు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రూరల్ పరిధి లోని తాళమ్మ గుడి వెనుక ప్రాంతంలోని ఓ రైతుకు చెందిన పొలం లో ఉన్న రేకుల షెడ్ వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు మృతుడు పొదలకూరు ప్రాంతానికి చెందిన మస్తాన్ (65)గా గుర్తించామన్నారు. ఇతను గత రెండు సంవత్సరాలుగా గూడూరు పట్టణానికి చెందిన ఓ రైతు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సత్యవేడులో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-సత్యవేడు: నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో అన్న క్యాంటిన్ ఏర్పాటుకు అధికారులు స్థల పరిశీలన చేశారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సత్యవేడులో కూడా ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తాసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరుల అధికార బృందం టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పరమశివంతో గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. స్థల నివేదికను ప్రభుత్వానికి పంపి అనుమతులు వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ పనులను ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అమావాస్ రెడ్డి, సురేష్ రెడ్డి, సర్వేయర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

అద్భుత ఫలితాలు సాధించిన పీఈఎస్ ఎంబీబీఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర-కుప్పం: పీఈఎస్ మెడికల్ కాలేజ్ తమ విద్యార్థుల అద్భుత ప్రదర్శనను గర్వంగా ప్రకటిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ విడుదల చేసిన మొదటి ఎంబీబీఎస్ పరీక్షల ఫలితాల్లో, పీఈఎస్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు అత్యున్నతమైన 90.67 శాతం ఉత్తీర్ణతను, 150 మంది విద్యార్థుల్లో 136 మంది పాసయ్యి సాధించారని, ఈ ఫలితాలు కాలేజ్ అందిస్తున్న విద్యా ప్రమాణాల ప్రమేయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. విజయం సాధించిన విద్యార్థుల్లో, 6 మంది డిస్టింక్షన్, 79 మంది ఫస్ట్ క్లాస్, మరియు 51 మంది సెకండ్ క్లాస్ సాధించడం గర్వకారణం. ఈ అద్భుత ఫలితాలు పీఈఎస్ మెడికల్ కాలేజ్ విద్యా విధానంలో ఉన్న కఠిన శ్రమ, అంకితభావం మరియు ఉన్నత ప్రమాణాల్ని ప్రతిబింబిస్తున్నాయి. కాలేజ్ ఈ క్రింది డిస్టింక్షన్ సాధించిన విద్యార్థులను వారి అత్యుత్తమ ప్రదర్శనకు అభినందిస్తోంది. జి.మాధవి 81.67శాతం, డి.కళ్యాణి 79.11శాతం, తేజస్విని డి.వి 78.78శాతం, ఎం.సుజిత్ రెడ్డి77.33శాతం, సుమేధ యెన్నీ 76.89శాతం, షేక్ షైస్తా 75.22శాతం మార్కులు సాధించారు. ఈ విజయాలు మా విద్యార్థుల అంకితభావం, మా అధ్యాపకుల నైపుణ్యం, మరియు పరిపాలన మద్దతుకు నిదర్శనం. పీఈఎస్ మెడికల్ కాలేజ్ విద్యా ప్రావీణ్యాన్ని మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని కొనసాగించడంలో మా నిబద్ధతను తెలియజేస్తుంది. మా విద్యార్థులను కాంపాషన్ మరియు సామర్థ్యంతో కూడిన వైద్య నిపుణులుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అని, పీఈఎస్ మెడికల్ కాలేజ్ మెడికల్ విద్యలో అగ్రగాములు అని కళాశాల చైర్మన్ ఎం.ఆర్.దొరస్వామి నాయుడు అన్నారు. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

అందుబాటులో లేని వీఆర్వో

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని గుర్రంకొండ, ఆర్మేను పాడు పంచాయతీలలో పనిచేస్తున్న వీఆర్వో అందుబాటులో లేరని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఇటీవల జరిగిన రీ సర్వేలో కొంత మంది పేదలకు వారి పేర్లు మీద ఉన్న భూములకు వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. అయితే ఈ నోటీసులు చేత పట్టుకొని పేద రైతులు సచివాలయానికి వెళితే అక్కడ వీఆర్వో కనిపించకపోవడంతో ఫోన్ చేయగా నేను ఇప్పుడే ఓజిలికి వెళ్లానని రేపు రా మాట్లాడదాం అంటూ వాయిదాలు వేయడం జరుగుతుందని, మరుసటి రోజు వెళితే ఇప్పుడే బయట పనిమీద వెళ్తున్నానని చెబుతున్నట్లు పేద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ లేకలేక కనిపిస్తే నీకు నోటీసులు ఇచ్చిన భూమి పొరపాటు వచ్చిందేమో చూసి నీకు ఫోన్ చేస్తా అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన తహసీల్దార్ విఆర్ఓ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చిత్తూరులో కాంగ్రెస్ పార్టీ నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పై మహారాష్ట్ర శివసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే షిండే చేసిన అనుచిత వ్యాఖ్యను నిరసిస్తూ చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం చిత్తూరులో గాంధీ విగ్రహం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ మాట్లాడుతూ తమ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ నాలుక కోసిన వారికి 11 లక్షల రూపాయలు పారితోషకం ఇస్తానని మహారాష్ట్ర శివసేన పార్టీకి చెందిన షిండే అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఆయన ఖండించారు. వెంటనే ఆయనపై పోలీసు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిక్కీ రాయల్, పరదేశి, షణ్ముగం, సురేష్ గోవర్ధన్ రెడ్డి, సుమంత్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నాయుడుపేట: ఇటీవల సంభవించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన విజయవాడ వరదబాధితులకు 108 ఉద్యోగుల సంఘంవారు 10 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ 108 సర్వీసెస్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్ మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 108 అంబులెన్స్ ల ద్వారా ప్రజలకు అత్యవసర అంబులెన్స్ వైద్య సేవలు అందించే ఉద్యోగులు అయిన ప్రతి ఈఎంటి మరియు పైలట్ (డ్రైవర్)ల సహకారంతో "ఎన్నడూ లేని విధంగా ప్రకృతి విపత్తు వరదల కారణంగా విజయవాడ నగరంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు" భరోసా ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడు పదుల వయసులో ఆయన వరద బాధితుల కొరకు పడుతున్న కష్టాన్నిగుర్తెరిగి,మరియు మేము వరద ప్రభావిత ప్రాంతాలలో మా విధులు నిర్వహిస్తున్న క్రమంలో బాధితుల యొక్క బాధలను ప్రత్యక్షంగా చూసి,మా మనసులు కలిసి వేసి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సహాయం మరియు ఏఐఎంఎస్ యాజమాన్యం సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు,ఆర్థిక పరమైన సహకారంకు మా వంతు సాయంగా ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో ఏపి 108 అంబులెన్సు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి మా యొక్క ఉద్యోగుల సంఘం అయిన "ఏపీ 108 సర్వీసెస్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐ టియు రిజిస్టర్ నం:హెచ్ - 138)"నుండి ముఖ్యమంత్రి సహాయ నిధికి 10లక్షల రూపాయల చెక్‌ను అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు, సంయుక్త అధ్యక్షులు ఎన్.మహేష్, కోశాధికారి ఎమ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

టిడిపి అభిమాని మృతి

నివాళులర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం పులివర్తివారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సి.వెంకటేష్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సీఆర్ఎస్ క్యారేజ్ రిపేర్ షాప్ నందు మజ్దూర్ యూనియన్ సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి రేణిగుంట రహదారిలోని రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో మజ్దూర్ యూనియన్ సిఆర్ఎస్ బ్రాంచ్ అధ్యక్షుడు సదాశివరెడ్డి అధ్యక్షతన గురువారం యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ శంకర్రావు పాల్గొని ప్రసంగించారు. ముందుగా టిఆర్ఎస్ నార్త్ కాలనీ సౌత్ కాలనీలోని క్వార్టర్స్ లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వర్క్ షాప్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటి సమస్య పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు యూనియన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైల్వేలో ప్రభుత్వం నూతనంగా ఉద్యోగులను తీసుకోకుండా కాంట్రాక్ట్ పద్ధతిలో లేబర్ ద్వారా పనిచేపిస్తూ శ్రమ దోపిడీ చేస్తూ ఉందని అన్నారు. ముఖ్యమైన విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేయడం దేశ భద్రతకు ప్రమాదమని హెచ్చరించారు. రైల్వే కార్మికుల భద్రత కోసం మజ్దూర్ యూనియన్ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. జరగబోయే యూనియన్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే వర్క్ షాప్స్ డివిజనల్ కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఏడిఎస్, టిఆర్ఎస్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బాబు, అధ్యక్షులు సదాశివరెడ్డి, ట్రెజరర్ ముని కుమార్, మజ్దూర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలను అందించండి

డిపిఎంవో డాక్టర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు డిపిఎంవో డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన బుధవారం యర్రావారిపాళ్యం, నెరబైలు, ఎలమంద పి.హెచ్.సి పరిధిలోని ఉస్తికాయలపెంట ఆరోగ్య ఉపకేంద్రంలో తనిఖీ చేశారు. అలాగే గ్రామంలో రక్తహీనతతో బాధపడుతున్న వారితో మాట్లాడారు. వైద్య సిబ్బంది మందులు ఇస్తున్నారా..? గర్భిణులను ప్రతి నెల ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తున్నారా లేదా అని ఆరా తీశారు అలాగే పుట్టిన బిడ్డలకి వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపకేంద్రంలో రికార్డులను పరిశీలించారు. మారుమూల పల్లెలకు సైతం వెళ్లి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించి తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈవో నరసింహ ప్రసాద్, మురళీధర్ సిహెచ్వో వి.రమణమ్మ, వి.ఎల్ సరళ, సూపర్వైజర్ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు జయరాజ గోపాల్ దాతృత్వం

విశాలాంధ్ర-నాయుడుపేట: ఆపదలో ఎవరున్నా నాయుడుపేట పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు పెసల సోదరులు వెంటనే స్పందిస్తారు. తమకు చేతనైనంత సాయాన్ని ఆపదలో ఉన్న ప్రజలకు అందజేస్తారు. అదేవిధంగా ఇటీవల సంభవించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులకు నాయుడుపేట పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త పెసల జయరాజ గోపాల్ 1 లక్ష రూపాయల చెక్కును మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డిలకు గురువారం అందజేశారు. అనంతరం వారు నెలవల సుబ్రహ్మణ్యం, విజయభాస్కర్ రెడ్డిలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెసల జయరాజగోపాల్ తండ్రి పెసల జయబాబు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆయన తుది శ్వాస విడిచే వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. జయబాబు కుటుంబ సభ్యులు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వరద బాధితులకు సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. తెలుగుదేశంపార్టీ తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెసల కిషోర్ బాబు, పెసల రమేష్ బాబు, అరవపెరమిడి మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మూడు ఇసుక లారీలు పట్టివేత

విశాలాంధ్ర-సత్యవేడు, వరదయ్యపాలెం: శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచకండ్రిగ గ్రామం వద్ద అక్రమంగా తరలిపోతున్న మూడు ఇసుక లారీలను స్థానిక శ్రీసిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీసిటీ డిఎస్పి ఫైడేశ్వరరావు ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్లు బివి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఎస్సై హరిప్రసాద్ పోలీస్ బృందం గురువారం రాచకండికి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మూడు లారీలు రావడంతో పోలీసులు వాటిని ఆపి తనిఖీలు చేయగా ఇసుక బయటపడింది. ఇసుక తరలింపుకు సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మూడు ఇసుక లారీలను సీజ్ చేసి శ్రీసిటీ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇసుక లారీలు అక్రమంగా తమిళనాడుకు తరలిపోతున్నట్టు చెప్పారు. ఒక్కో లారీలో దాదాపు 30 టన్నుల ఇసుక ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ముగ్గురు లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న మూడు లారీలు నెల్లూరు జిల్లా రామాపురం రాజేష్ దిగా గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. శ్రీసిటీ ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

'వెలుగు' నిధుల స్వాహాపై విచారణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో 'వెలుగు' నిధుల దుర్వినియోగంపై గురువారం విచారణ ప్రారంభించారు. మండలంలోని చియ్యవరం, చోడవరం గ్రామాల పరిధిలో ఇద్దరు సంఘమిత్రలు రూ. 1.83కోట్లు స్వాహా చేశారు. ఈ స్వాహాపై ఇటీవల పత్రికల్లో కథనాలు రావడంతో తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ విచారణకు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నిధుల స్వాహాపై సమగ్రంగా విచారణ చేసేందుకు 11మంది సభ్యులను నియమించారు. వీరు తొట్టంబేడు వెలుగు కార్యాలయానికి వచ్చి రికార్డులు పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో కూడా విచారణ చేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. విచారణ అనంతరం కలెక్టరుకు నివేదిక సమర్పిస్తామన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

తహసీల్దారు మధుసూదనరావు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు హెచ్చరించారు. తొట్టంబేడు గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నంబరు:52లో సుమారు 0.80ఎకరాలు ఆక్రమించడానికి కొందరు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దారు మధుసూదనరావు తన సిబ్బందితో కలిసి గురువారం ఆ స్థలం పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఆక్రమించడానికి యత్నించినట్లు ఆయన గుర్తించారు. దీంతో ఆ స్థలం చుట్టూ ట్రెంచ్ కొట్టాలని ఆయన నిర్ణయించారు. అదేవిధంగా ఆ భూమిలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆయన ఆదేశించాడు. ప్రభుత్వ భూమిలో ఆక్రమణను అడ్డుకున్న తహసీల్దారు మధుసూదనరావును పలువురు అభినందించారు.

ఐటిఐకి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: 2024-25 సంవత్సరానికి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు వివిధ ట్రేడ్లలో చివరి దశ ప్రవేశమునకు ఆహ్వానిస్తున్నట్లు కార్వేటి నగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ పి. గణేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26వ తేదీ లోపు ఐటిఐ కార్వేటినగరం కార్యాలయం నందు తమ పదవ తరగతి మార్క్ లిస్ట్, బదిలీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకువచ్చి దరఖాస్తు చేసుకోగలరు. మహిళా అభ్యర్థులకు టైలరింగ్ ట్రేడ్ నందు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును అని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 28వ తేదీ కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9160012999, 9160960999 నెంబర్లకు సంప్రదించ గలరని కోరారు.

అంకం నాగరాజు మూడవ వర్ధంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట వాస్తవ్యులు అంకం నాగరాజు మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో రేణిగుంట పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది 100 మందికి గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రేణిగుంట సర్పంచ్ నగేషం చేతుల మీదుగా అన్నదానం చేసి తండ్రి జ్ఞాపకార్థం టిఫిన్ బాక్సులను అందించారు.కుటుంబ సభ్యులు రమణ, చేతన్ సాయి, సాయి సుమంత్,అజయ్ పాల్గొని వారి చేతుల మీదుగా భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.ముందుగా సర్పంచ్ నగేషం మురళి దంపతులను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మనకు కనిపించే దైవం తల్లిదండ్రులని అన్నారు.తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలని సంకల్పించా మని అన్నారు. అందులో భాగంగా నిత్యం మనకు సేవ చేసే పారిశుద్ధ్య కార్మికులకు తన వంతు సహాయంగా టిఫిన్ బాక్స్ అందించి భోజనం పెట్టామని తెలిపారు. మునుముందు కూడా ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తామని తెలియజేశారు.

వైసిపి భక్తుల మనోభావాల్ని దెబ్బ చేసింది

విశాలాంధ్ర-తిరుపతి: ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో జంతువుల కొవ్వును నెయ్యిలో కల్తీ చేసి.. లడ్డు ప్రసాదాలు తయారు చేసి భక్తుల మనోభావాన్ని దెబ్బతీసినట్లు వైసిపి వ్యవహరించిందని.. తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్, శ్రీధర్ వర్మ, ఆర్సి మునికృష్ణ, చేజర్ల మనోహర్ ఆచారి తదితరులు విమర్శించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. వైకాపా పాలనలో నీతులు వల్లిస్తూ గోతులు తీసే పాలన చేశారన్నారు. స్వామి వారి ఖజానాను లూటీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా (యన్డిఏ) కూటమి ప్రభుత్వం పాలనను చేస్తున్నదని కొనియాడారు. ఇకనైనా వైసీపీ వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

ఏఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు మండలం అప్పలరాజు కండ్రి గ్రామపంచాయతీలో తొలగించిన స్వచ్ఛభారత్ పంచాయతీ కార్మికులను పనిలోకి తీసుకోవాలని పెండింగ్ జీతాలు ఇవ్వాలని పిచ్చాటూరు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఆఫీసు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజుమాట్లాడుతూ అప్పలరాజు కండ్రిగ పంచాయతీలు తొలగించిన కార్మికులు జ్యోతి, శ్రీనివాసులు వెంటనే పనిలోకి తీసుకోవాలని పెండింగ్ జీతాలు ఇప్పుడు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులలో నుంచి కార్మికులకు జీతాలు ఇవ్వాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు డి.మహేష్ మాట్లాడుతూ అప్పలరాజు కండ్రిగ పంచాయతీ సర్పంచి గీత భర్త అయినా ప్రతాప్ జ్యోతి శ్రీనివాసులు ఎల్ల వద్ద రాత్రిపూట తన అనుచరులు తీసుకుని వెళ్లి వాళ్ళ ఇళ్ళ చుట్టూ తిరగడం వాళ్ళను భయభ్రాంతులకు గురిచేయడం దుర్భాషలాడించడం నిరాహార దీక్షకు వెళ్లకూడదని వెళ్తే మీ అంత చూస్తామని బెదిరించడం మానుకోవాలని హెచ్చరించారు. పై సర్పంచ్ భర్త ప్రతాప్కు ఎంపీడీవో పంచాయతీ విస్తరణ అధికారి పంచాయతీ కార్యదర్శి పూర్తి మద్దతుతోనే కార్మికులకు ద్రోహం చేస్తున్నాడని మూడురోజులుగా మండల అభివృద్ధి అధికారి ఆఫీస్ వద్ద కార్మికులు నిరాహార దీక్ష కూర్చున్న మండల అభివృద్ధి అధికారిని కార్మికులను పనిలోకి తీసుకునేందుకు పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సర్పంచ్తో చర్చించి నిర్ణయం చేయకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టులు వ్యవహరించడం చాలా దారుణమని అన్నారు. తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకొని పెండింగ్ జీతాలు వెంటనే ఇయ్యకపోతే ఈ ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించాల్సి వస్తుందని మహేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ నాయకులు సుభాష్,ఏపీ స్వచ్ఛభారత్ పంచాయతీ కార్మికుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అన్నా దొరై, రాజా, ఆనందం, ముని చంద్ర పాల్గొన్నారు.

నిలువునా నరికేస్తున్న పచ్చని చెట్లు-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-చిట్టమూరు: గ్రామపంచాయతీలో గిరిజన కాలనీ నుండి చెరువు కట్ట పైన రోడ్డు పక్కనే ఉన్న వేప చెట్లను అక్రమార్కులు నరికి సొమ్ములు చేసుకుంటున్న అటు ఇరిగేషన్ ఇటు పంచాయతీ శాఖ అధికారులు తమకేమీ తెలియదు అన్నట్లు సమాధానం ఇస్తున్నారు.స్థానికులు తెలిపిన వివరాలు మేరకు చిట్టమూరు చెరువు కట్టపై గత కొన్ని సంవత్సరాలు నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరం భారీ వేప చెట్లు ఉన్నాయి ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు వేసవికాలంలో చెట్లు నీడన విశ్రాంతి తీసుకునే వారని అలాంటి చెట్లను కొంతమంది అవకాశవాదులు ఎలాంటి టెండర్లు వేయకనే కోసి సొమ్ములు చేసుకుంటున్నారని అధికారులు అలాంటి వారిపై చర్యలు తీసుకొని పచ్చని చెట్లను కాపాడాలని స్థానికుల కోరుతున్నారు. **ఇరిగేషన్ ఏఈ లీలా మోహన్ వివరణ:** చెరువు కట్టమీద చెట్లు వేలం పాట తమ పరిధిలోకి రాదని అది అడవి శాఖ, గ్రామపంచాయతీ శాఖ వారు కలిసి చేసుకోవాలని ఆయన తెలిపారు. **పంచాయతీ కార్యదర్శి వివరణ:** చిట్టమూరు చెరువు కట్టమీద వేప చెట్లు నరుకుతున్నట్లు సమాచారం అయితే అందిందని కానీ అది ఎవరు చేస్తున్నారు తెలియదంటూ సమాచారం ఇచ్చారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చొరవతో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో మైనార్టీ కార్యకర్తకు మెరుగైన వైద్యం అందింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హుమాయూన్ అనే మైనార్టీ కార్యకర్తకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. దీంతో అతనిని తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. హుమాయూన్కు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్విమ్స్ ఆస్పత్రి డైరెక్టరుకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. వైద్యానికి సంబంధించిన ఖర్చులన్నీ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ప్రాణదానం కింద రావాలని సూచించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచన మేరకు రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, పట్టణ మైనారిటీ అధ్యక్షులు షఫీ స్విమ్స్ డైరెక్టర్తో మాట్లాడి హుమయూన్కు మెరుగైన వైద్యం అందే విధంగా చూశారు. బాధితుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు అందే విధంగా ఏర్పాటు చేశారు.

ముసురుకుప్పం నాగరాజుకు ఈ సారైనా న్యాయం జరిగేనా...?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ వీరాభిమాని... బొజ్జల కుటుంబమే ఊపిరిగా బతికే ముసురుకుప్పం నాగరాజుకు ఈ సారైనా న్యాయం జరిగేనా అని ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కరుణిస్తే నాగరాజుకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. శ్రీకాళహస్తి పురపాలక సంఘం 34వ వార్డు పరిధిలోని బీపీ అగ్రహారంలో నివసించే ముసురుకుప్పం నాగరాజు వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన వాడు. ఈయన 2008 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటున్నాడు. ముసురుకుప్పం నాగరాజుకు తెలుగుదేశం పార్టీ అన్నా... బొజ్జల కుటుంబం అన్నా ప్రాణం. అందుకే ఎన్ని కష్టాలు ఎదురైనా నాగరాజు పార్టీ మారలేదు. బొజ్జల కుటుంబాన్ని వీడలేదు. ముసురుకుప్పం నాగరాజు గతంలో నాలుగు పర్యాయాలు తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ తరువాత ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు యువత ప్రచార కార్యదర్శిగా మూడు పర్యాయాలు పని చేశాడు. 2014లో తెలుగుదేశం పార్టీ తరపున 32వ వార్డు నుంచి కౌన్సిలరుగా పోటీ చేసి ఓటమి చెందాడు. 2016లో నాగరాజుకు శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సభ్యునిగా అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అవకాశం కల్పించారు. అయితే ప్రమాణ స్వీకారం చేసే సమయంలో అప్పటి రాజకీయ పరిస్థితులతో నాగరాజును దురదృష్టం వెంటాడింది. నాగరాజు స్థానంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు వర్గానికి చెందిన వారికి తెలుగుదేశం అధిష్టానం అవకాశం కల్పించింది. పదవి వచ్చినట్లే వచ్చి చివరి నిమిషంలో దూరం కావడంతో నాగరాజు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జోక్యం చేసుకుని మరోసారి వేసే ధర్మకర్తల మండలిలో తప్పకుండా అవకాశం కల్పిస్తామని నాగరాజుకు హామీ ఇచ్చారు. అయితే అనివార్య కారణాల వలన తెలుగుదేశం హయాంలో రెండవ పర్యాయం ముక్కంటి ఆలయానికి ధర్మకర్తల మండలి నియమించలేదు. ఈ కారణంగా నాగరాజుకు అవకాశం రాలేదు. 2014లో 32వ వార్డు నుంచి పోటీ చేసి నాగరాజు ఓటమి చెందినా... ఆ వార్డు ఇన్ ఛార్జిగా చాలా కాలం పని చేశాడు. ఇపుడు ఆ బాధ్యత కూడా ఆయనకు లేదు. ముసురుకుప్పం నాగరాజు ప్రస్తుతం తెలుగుదేశం పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శిగా పని చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ విజయానికి నాగరాజు తనవంతు కృషి చేశారు. నాగరాజు సుమారు 16ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నప్పటికీ ఈయనకు నామినేటెడ్ పదవి ఒకటి కూడా దక్కలేదు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గం అత్యధికంగా ఉంది. అలాంటి సామాజిక వర్గానికి చెంది... మంచి మారుపేరుగా... నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న ముసురుకుప్పం నాగరాజుకు ఈ సారైనా ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలిలో చోటు దక్కుతుందో... లేదో వేచి చూడాలి. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కరుణిస్తే మాత్రం నాగరాజుకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. అంకితభావంతో పని చేసే కార్యకర్తను ఆదరించాల్సిన అవసరం ఉంది.

నేడు డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి లోకేష్

విశాలాంధ్ర–చిత్తూరు: మండల కేంద్రమైన బంగారుపాలెం లో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి లోకేష్ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి విద్యాధరి ఇక అధికారులు పరివేక్షించారు. శుక్రవారం ఉదయం మంత్రి లోకేష్ డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించి, అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతారు. తదుపరి ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌తో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

అనారోగ్యముతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర–చౌడేపల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆర్థిక సాయం చేశారు బాధితుని కుటుంబం ఆసుపత్రిలో ఉండగా అక్కడికి వెళ్లి మరి రూ లక్ష ను అందించడం జరిగింది మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ పెద్దకం పల్లి గంగులప్ప కుమారుడు రవి తీవ్ర అనారోగ్యంతో తిరుపతిలోని నారాయణాద్రి ఆసుపత్రిలో చేర్పించారు వైద్యులు అతని వైద్య ఖర్చులు అధికం అవుతాయని తెలపడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు దీంతో గ్రామానికి చెందిన కోయి రవి నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఆయన రూ లక్షను పోయి రవి నాయుడు ద్వారా తిరుపతిలో చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి అందించారు కష్ట కాలంలో ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి కోయి రవి నాయుడు దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

సహాయ కార్యక్రమాలలో మేము సైతం

విశాలాంధ్ర–కార్వేటి నగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి ప్రోత్సాహంతో వరద బాధితుల సహాయనిధి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలం టీర్లు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్వేటినగరం పట్టణంలో తిరిగి వరద బాధితుల సహాయనిధి రూ. 5,116లను ప్రోగుచేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి సహాయ నిధికి జమ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి బాలసుబ్రహ్మణ్యం ఆచారి, అధ్యాపకులు డాక్టర్ సీఎం లతా, జోగి ప్రసాదు, భార్గవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లు పట్టివేత

విశాలాంధ్ర–తడ: మండల పరిధిలోని మాంబట్టు చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను బుధవారం అర్ధరాత్రి తడ రెవిన్యూ అధికారులు పట్టుకున్నారు. మాంబట్టు చెరువు నుండి అక్రమంగా మట్టినీ తిప్పర్ల ద్వారా మాంభట్టు రోడ్డు గుండా జాతీరహదారిపైకి వస్తుండగా వీఆర్వో ఉషారాణి రెవిన్యూ సిబ్బంది సహకారంతో మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను అదుపులో తీసుకొని తడ పోలీస్ స్టేషన్ కు అప్పచెప్పారు ఈ మేరకు తడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బండి బాలాజీ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం బ్రాహ్మణతాంగెలి వడ్డి ఇండ్లుకి చెందిన బండి బాలాజీ బుధ వారం మరణించిన సమాచారం తెలుసుకొని సత్యవేడు వైస్సార్సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ రాష్ట్ర నాయకుడు టి. రాకేష్ కిరణ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. రాజేష్ రాకేష్ కిరణ్ వీరిద్దరూ ఆర్థిక సహాయం చేసి బాలాజీ కుటుంబానికి అండగా వుంటామని చెప్పారు. వీరితోపాటు టి.రాకేష్ కిరణ్, బ్రాహ్మణతాంగల్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పీజీ బాబు సర్పంచ్ గుణశేఖర్, అశోక్, తిరువెంగళం, కేశవులు రజిని, చీరాలయ్య, గోవిందస్వామి, మంజునాథ, గోకుల్ వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ స్ఫూర్తితో 300 మందికి అన్నదానం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తిలో చేపడుతున్న అన్నదాన కార్యక్రమం 10వ వారం కొన సాగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 10వ వారం గురువారం బస్టాండ్ సెంటర్లో 300 మందికి వినుత కోటా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, కావలి శివకుమార్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, జ్యోతి రామ్, సురేష్, దినేష్, మని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులను వితరణ చేసిన రీచ్ గ్లోబల్ ఫౌండేషన్

విశాలాంధ్ర–తిరుపతి: రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు చేతులమీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం ట్రెండ్స్ విద్యార్థులైన క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి వీలుగా 80 మంది క్రీడాకారులకు టీ షర్టులు, ట్రాయర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత రమేష్ నాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన క్రీడాప్రతిభ దాగి ఉంటుందని ప్రతిభకు పదునుపెట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో గెలుపొందాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు మాట్లాడుతూ ఇలాంటి దాతల స్ఫూర్తితో, సహకారంతో వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివ, రామకృష్ణల పర్యవేక్షణలో మా విద్యార్థులు నియోజకవర్గ స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటూ పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారని ఈరోజు మా విద్యార్థులకు క్రీడాదుస్తులను వితరణ చేయడం చాలా సంతోషదాయకమని దాత రమేష్ నాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదే సందర్భంలో పాఠశాలలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు దాత రమేష్ నాథ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరావు, రామకృష్ణ, ప్రథమ చికిత్స శిక్షకులు సొప్పరాజు రత్న శేఖర్, కుమారి తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనులకు స్మశానం అవసరం లేదా?

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ పరిధి లోని చెర్లోపల్లి శాంతినగర్ ఎంఎం డబ్ల్యూ స్మశాన స్థలాన్ని కబ్జాని ఆపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపతి జిల్లా కార్యదర్శి ముని వేలు నియోజకవర్గం సీనియర్ నాయకులు శివయ్య ఆధ్వర్యంలో పుత్తూరు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ ధర్నాలో శాంతిపురం ఎఎడబ్ల్యూ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మార్వో మాకు న్యాయం చేయాలని స్మశాన స్థల కబ్జాకు గురికాకుండా చూడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మునివేలు శివయ్య డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి మురుగరెడ్డి మాట్లాడుతూ పుత్తూరు పట్టణ పరిధిలో 27 వార్డులకు గాను మండలంలోని అనేక చోట్ల స్మశానాలు లేకుండా కొన్ని చోట్ల స్మశానాలు ఉండి దారి కూడా లేకుండా ఇబ్బంది పడుతున్న కానీ స్మశానాలను ప్రభుత్వా అధికారులు అభివృద్ధి చేసింది శూన్యం అని కొన్ని స్మశానాలు కబ్జాలకు గురైపోయి విస్తరణలు తగ్గిపోయి భావితరాలు అవసరాలకు తగ్గట్టు స్మశానాలు ఉండవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునివేలు, శివయ్య, మురగరెడ్డి, దాము, గోవిందయ్య, వినోద్ కుమార్, పి.మస్తాన్పి, నాగయ్య (పూజేలి) సలవాది మతయ, వెంకటేప్పి, నాగభూషణం (పినపెద్ద) చంటి, హరి, చిరంజీవి, సుబ్రమణ్యం, రవి (పెద్దకాపు), మునిరాజు, కృష్ణయ్య, పరుశురాం, గోవర్ధన్, మధు, రమేష్, సురేష్, సుధాకర్, శ్రీనివాసులు, దాము, దొరస్వామి, బాలాజి, సూరిబాబు వాణెమ్మ, వెంకటయ్య(గోవులు) తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ బంగారు పాదములకు విరాళం

విశాలాంధ్ర–వెంకటగిరి: పోలేరమ్మ బంగారు పాదములకు విరాళం గాను దొంతు వెంకటేశ్వర్లు లక్ష్మి దేవి దొంతు సారీస్ రాజా వీధి 51,116 రూపాయలు కార్య నిర్వహణాధికారి శ్రీనివాసుల రెడ్డి అందజేశారు. పోలేరమ్మ బంగారు పాదములకు విరాళంగా దొంతు గోపి సుజిత దొంతు సారీస్ రాజావీధి 10 వేల రూపాయలు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు రెడ్డి గురువారం అందజేశారు.

నేడు వార్డు సచివాలయ కార్యదర్శులకు బదిలీ కౌన్సిలింగ్

విశాలాంధ్ర–చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని పుర, నగర పాలకల్లోని వార్డు సచివాలయ కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్ శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో జరుగుతుందని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీల కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వార్డు కార్యదర్శులు ఉదయం ఎనిమిది గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. నగరపాలక కార్యాలయం లో వీసీ హాల్లో వార్డు అడ్మిన్, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్, అమినిటీ, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్, అంతర్ జిల్లా బదిలీల కోసం ప్రత్యేకంగా టేబుల్స్, అధికారులను, సిబ్బందిని కేటాయించారు. కౌన్సిలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పూజలు

విశాలాంధ్ర–చౌడేపల్లి: స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కాగడ హారతి లతో ఆలయం షిరిడి సాయిబాబా నామస్మరణతో మారుమోగింది నిర్వాహకులు పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.

అదిశయన్ మృతి బాధాకరం

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్: నారాయణవనం మండలం కీలగరం దళితవాడ వైసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా ద్వితీయ కుమారుడు కిరణ్. అదిశయన్ ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని సత్యవేడు నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ రాష్ట్ర నాయకులు రాకేష్ కిరణ్ కీళగరం దళిత వాడకుకి విచ్చేసి మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రాకేష్ కిరణ్ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని కలిగించాలని కోరుకొన్నారు. రాజేష్‌తో పాటు ఎంపీపీ దివాకర్ రెడ్డి, రాకేష్ కిరణ్, రవి ఎంపీటీసీ, సుబ్రహ్మణ్యం యాదవ్, గురుస్వామి, అశోక్ పీజీ బాబు రజిని చీరాలయ్య, మురళి, సుబ్రహ్మణ్యం వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూల తయారీపై సిఎం వ్యాఖ్యలు ఉద్యోగులను అవమానపరిచేవిధంగా ఉన్నాయి

విశాలాంధ్ర–తిరుపతి: తిరుమల కొండపై లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును వినియోగిస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం టిటిడి ఉద్యోగులను అవమానపరచడమేనని టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో విమర్శించారు. టీటీడీలో పారదర్శకమైన విధానాలు అనుసరించబడుతున్నాయని ఏ ప్రసాదం తయారీకైనా దానికి వినియోగించే ఆహార పదార్థాలను తనిఖీ చేయడానికి టీటీడీ పరిధిలో ల్యాబ్ ఉందని ఈ ల్యాబ్‌లో తనిఖీలు చేసిన తర్వాతనే వినియోగించబడతాయని గుర్తు చేశారు. సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్ఐ, మైసూరు) పరిధిలో ఆహార పదార్థాలను తనిఖీ చేస్తారని గుర్తు చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నడపబడుతుందని తెలిపారు. విశ్రాంత శాస్త్రవేత్త, మరో 12 మంది నిపుణులైన ఉద్యోగుల పర్యవేక్షణలో ఈ తనిఖీ జరుగుతుందని ఈ తనిఖీ పర్యవేక్షణకు టీటీడీ నుంచి రోజుకొక బృందం చొప్పున ప్రతిరోజూ సర్టిఫై చేసిన తర్వాతనే ప్రసాదాలకు వినియోగించే ఆహార పదార్థాలను స్వీకరిస్తారని తెలిపారు. తాను సమాచారాన్ని సేకరించిన తరువాతే తెలియజేస్తున్నానని కందారపు మురళి ఆ ప్రకటనలో వివరించారు. ముఖ్యమంత్రి స్థాయిలోని వ్యక్తి తేలికగా ఇట్లాంటి ఆరోపణలు చేయటం సమంజసం కాదని భక్తుల మనోభావాలను, టీటీడీ ఉద్యోగులను అవమానపరిచినట్టే అవుతుందని ఈ సందర్భంగా కందారపు మురళి గుర్తు చేశారు.

భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు : సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భూ సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ అధికారులకు నిర్లక్ష్యం తగదని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. శ్రీకాళహస్తిలో గురువారం సీపీఐ నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశం ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మురళి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీకాళహస్తి నియోజ కవర్గంలో భూ సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమైనారని ఆయన ఆరోపించారు. శ్రీకాళహస్తి ఆర్డీవోకు భూ, ప్రజా సమస్యలపై అనేక పర్యాయాలు విన్నవించి నప్పటికీ ఒక్క సమస్యకు కూడా పరిష్కారం చూపలేదన్నారు ఎస్సీ, ఎస్టీ భూములను కొనుగోలుకు ప్రయత్నం చేస్తున్నటువంటి వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. నియోజ కవర్గంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణ మన్నారు. వారం రోజుల క్రితం తొట్టంబేడు పరిధిలో 21.8 కిలోల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారన్నారు. ఈ సమస్యలపై స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్, మండల కార్యదర్శులు మించల శివకుమార్, మోహన్ రెడ్డి, రొడ్డా గోపి, శ్రీనివాసులు, ఏఐటీయూసీ అధ్యక్షులు మురళి, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, ప్రజానాట్య మండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మునిచందు, ఏఐవైఎఫ్ నాయకులు మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

సమయపాలన ఖచ్చితంగా పాటించాలి

– కమిషనర్ పి.నరసింహ ప్రసాద్

విశాలాంధ - చిత్తూరు : నగరంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రజా రోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ మిట్టూరు మస్టర్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు తనిఖీ చేశారు. వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్మికులు, మేస్త్రీలు, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు నిర్దేశించిన సమయం క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం కనిపించరాదన్నారు. పారిశుధ్య నిర్వహణలో మార్పు కనిపి ంచాలి. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక మార్పు కనిపించాలని, కంటికి కనిపించేలా పారిశుధ్యం మెరుగుపరచాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు. అనంతరం నగర పాలక కార్యాలయంలో ప్రజా రోగ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భ గా కమిషనర్ మాట్లాడుతూ.నగరంలో ఎక్కడా అపరిశుభ్ర పరిసరాలు కనిపించరాదని, ప్రధానంగా డంపర్ బిన్లు సకాలంలో క్లియర్ చేసి శుభ్రంగా ఉంచాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్య లోపం కనిపిస్తోందని, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పుష్కాట్లు, డబ్బాలు, డంపర్ బిన్లు ఇతర అవసరమైన పరికరాలు ఎన్ని అవసరమో వార్డు వారిగా నివేదించాల న్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

తిరుమల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పోలీస్‌శాఖ, టీటీడీ విజిలెన్స్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పోలీసు శాఖ, టిటిడి విజిలెన్సు విభాగాలను అనుసంధానం చేసుకుంటూ ఈ రోజు తిరుమల అన్నమయ్య భవన్ సమావేశ నందు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు టిటిడి సివిఎస్ఓ శ్రీధర్ కలిసి ఎస్పిఎఫ్, ఏపిఎస్పి, గ్రేహౌండ్స్, ఫైర్, ఆర్టిసి, ట్రాన్స్ కో, ఆర్టిఏ, ఫారెస్ట్, టిటిడి ఇంజనీరింగ్ విభాగాల ఉన్నతాధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి, సమిష్టి కార్యాచరణ ను చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 4వ తేదీ నుండి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నందున గత బ్రహ్మోత్సవాలలో ఎదురైన లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ఈ సంవత్సరం జరగబోయే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నాలుగు మాడ వీధుల్లో గ్యాలరీల ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్ లను క్షుణ్ణంగా పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బం ది కలగకుండా ఉమ్మడి కార్యాచరణ అమలు చేయాలనీ అన్నారు. ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కూడా బ్రహ్మోత్సవాల సమయంలో పోలీస్ వారి సూచనల మేరకు నడుచుకుంటూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల అంకురార్పణ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో సుమారు 2,000 మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా చర్యలను ఏర్పాటు చేస్తామ న్నారు. తిరుపతి- తిరుమల ఘాట్ రోడ్లు, తిరుమల పరిసర ప్రాంతాలలో అనునిత్యం బీడీ టీం, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ పోలీసులు, అటవీ శాఖ సిబ్బందితో శ్రీవారి బ్రహ్మోత్సవాలు పూర్త య్యేంతవరకు జల్లెడ పట్టి విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. తిరుమలకు చేరుకునే అన్ని మార్గాల వద్ద పోలీసులతో పికెట్ లను ఏర్పాటు చేసి అష్టదిగ్బంధనం చేసి తనిఖీలు నిర్వహిస్తూ పూర్తిగా పోలీసులు ఆధీనంలో ఉండాలన్నారు. ప్రతి సెక్టారుకు అదనపు ఎస్పీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారు నిత్యం అప్రమత్తంగా ఉంటూ కిందిస్థాయి సిబ్బందిని ఉత్సాహపరుస్తూ శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన ఉత్తమమైన సేవలను అందించాల న్నారు. తిరుమలలో అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి, 24/7 నిరంతర పర్యవేక్షణ చేస్తూ, విధులలో ఉన్న పోలీసులను అప్రమత్తం చేసి, సులభంగా భక్తులు శ్రీవారి వాహన సేవలో పాల్గొనేలా సమిష్టిగా పనిచేయాలన్నారు. తిరుపతి, తిరుమల తో పాటు ఘాట్ రోడ్ల యందు కూడా ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ చాలా ముఖ్యమైన అంశం. అందుకు అవస రమైన సిబ్బందిని తగిన సాంకేతిక పరికరాలతో నియమించి శ్రీవారి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. శేషాచల అడవుల్లోని వన్యమృగాలు రోడ్లపైకి, జన సంచారం ఉన్న ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు టీటీడీ ఫారెస్ట్ అధికారులతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై దృష్టి సారించాలన్నారు. తిరుపతి పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి వంటి అసాంఘిక వస్తువులకు తావులేదు. పాత ఎన్ డి పి ఎస్ కేసులో నేరస్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు మొదలగు వారిపై పోలీసులు, ఎక్సైజ్, టీటీడీ విజిలెన్స్ వారు 24/7 నిరంతర నిఘా ఉంచి సమిష్టి కార్యాచరణతో కట్టడి చేయలన్నారు. క్యూలైన్లు, గ్యాలరీలు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు, శ్రీవారి మాడవీధులు మొదలగు ప్రాంతాలలో అనుభ వజ్ఞులైన అధికారులను సిబ్బందిని నియమించి, భక్తులకు మెరుగైన సేవలను అందిస్తామ న్నారు. తిరుమల, తిరుపతి లోని పార్కింగ్ ప్రాంతాలను తెలియజేస్తూ అవసరమైన సూచిక బోర్డులను.. పార్కింగ్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు, ఫ్లడ్ లైట్ల ను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు కోరారు. బ్రీత్ అన లైజర్ పరీక్ష చేసిన తర్వాతనే డ్రైవర్లను, వాహనాలను తిరుమలకు అనుమతించేలాగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రామకృష్ణ తిరుమల, శ్రీనివాస రావు సాయుధ దళం, డిఎస్పీలు విజయ్ శేఖర్ తిరుమల, వెంకటనారాయణ తిరుపతి, రవీంద్రారెడ్డి ఏఆర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు టిటిడి విజిలెన్స్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి హాస్పిటల్ గైనకాలజీ విభాగం నందు 19.09.2024 వ తేది గురువారం ఉదయం 11.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వారి సహకారంతో గర్భవతి సౌకర్యార్థం రెండు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ మరియు తిరుపతి డిఎంహెచ్ఓ డా.శ్రీహరి జెండా ఊపి ప్రారంభించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ.... స్విమ్స్ హాస్పిటల్ అభ్యర్థన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లు అందించినట్లు తెలియజేశారు. ప్రత్యేక వాహనాలు ద్వారా ఆస్పత్రిలో ప్రసవించే తల్లులకు (ఆసుపత్రి నుండి ఇంటికి) రవాణా సేవలను అందిస్తున్న విషయం విధితమే. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాన్స్ఫర్ట్ కోసం స్విమ్స్ ఇప్పుడు రిఫరల్ హాస్పిటల్ కిందకు రావడం జరిగిందని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ స్విమ్స్ నందు 24-7 పనిచేసే విధంగా, 102 కు కాల్ సెంటర్ ద్వారా సమన్వయం చేయబడింది. అభ్యర్థన చేసిన 30 నిమిషాల్లోపు వాహనం ఏర్పాటు చేయబడుతుంది. ఈ సేవ సురక్షితమైన మరియు పరిశుద్ధమైన రవాణా ను అందిస్తుంది. దీని ద్వారా ప్రసూతి మరణాల రేటు మరియు శిశు మరణాల రేటును తగ్గించవచ్చునన్నారు. తిరుపతి డిఎంహెచ్ఓ డా.శ్రీహరి మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, పి. హెచ్. సి సెంటర్లలో, ప్రభుత్వ హాస్పిటల్స్ మాదిరిగానే స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ నందు కూడా ప్రతి కాన్పు ఉచితంగా చేయబడుతుందని, అలాగే ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ ద్వారా సిజేరియన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ వారికి కూడా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుంది. అందు వలన అందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్? రామ్, ఆర్.ఎం.ఓ. కోటి రెడ్డి, గైనకాలజీ విభాగం వైద్యులు డా. మృదుల, డా. ప్రవళిక, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ప్రభావతి, పి.ఆర్.ఓ. వి. రాజశేఖర్, ఎంఎస్ డబ్ల్యూ ప్రసాద్ హెడ్ నర్సులు, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ తిరుపతి జిల్లా కో-ఆర్డినేటర్ వి.సురేష్ కుమార్, మెటర్నటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అదనపు ఈవో తనిఖీలు

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించేందుకు తన ప్రతిరోజు ఆకస్మిక తనిఖీల్లో భాగంగా టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి గురువారం వైకుంఠం కంపార్ట్‌మెంట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా, యాత్రికు లకు వివిధ సమయాల్లో అందజేస్తున్న అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందించే నిర్దేశిత సమయాలను పరిశీలించారు. అదేవిధంగా కంపార్ట్‌మెంట్ల విడుదల సమయాన్ని పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో సురేంద్ర, ఏఈఓలు శ్రీహరి, మునిరత్నం, ఏవీఎస్వో మనోహర్ తదితరులు పాల్గొన్నారు

వరద బాధితులకు ఎస్సీవీనాయుడు రూ.10లక్షల విరాళం



విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: విజయవాడ వరద బాధితుల కోసం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు గురువారం రూ. 10లక్షలు విరాళంగా అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజయవాడలో కలసి ఈ విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎస్సీవీనాయుడుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీవీనాయుడు కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ నాయుడు పాల్గొన్నారు.